# పెండింగ్ కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి




8లో...

కరీంనగర్ వార్త
మంగళవారం 29, నవంబర్ 2022 16 పేజీలు

# రైతులకు తప్పని కష్టాలు



వివరాలు 2 లో..

రైస్ మిల్లులలో 2 కిలోలు కటింగ్

ధాన్యం కోనుగోలు కేంద్రాలలో 1 కిలో 500 గ్రాముల కటింగ్

యథావిధిగా రైస్ మిల్లులలో ధాన్యం కటింగ్‌లు

డంపింగ్ అధికారులు ఎంత వత్తిడి చేసినా మారని రైస్ మిల్లర్లు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**జగిత్యాల , ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులు అరుగాలం ఎండనకా, వాననకా అనేక కష్టపడి వరి ధాన్యం పంట పండించి విక్రయాలకు తేగా అటు కోనుగోలు దారులు, ఇటు రైస్ మిల్లర్లు అందిన కాడికి దోచుకోవడంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. జగిత్యాల జిల్లాలో 18 మండలాలు ఉండగా ఈ వర్షకాలంలో రైతులు వరి పంట సాగు ఎక్కువగానే చేశారు. ఈ సంవత్సరం రైతులకు వరి ధాన్యం దిగుబడి అంతంగా మాత్రంగానే వచ్చింది. చేతికి వచ్చిన ధాన్యాన్ని రైతులు ఐకేపి సెంటర్లకు, ఫ్యాక్స్ ధాన్యం కోనుగోలు సెంటర్లకు విక్రయాలకు తీసుకు వస్తే అధిక తూకంతో రైతులను నష్టాల పాలుచేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో 144 ఐకేపి ధాన్యం కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, 286 సహకార సంఘాల ద్వారా ధాన్యం కోనుగోలు చేస్తున్నారు.

## హైకోర్టు తీర్పు టిఆర్ఎస్ ప్రభుత్వానికి

# చెంపపెట్టు



అమ్మవారి దయతోనే మళ్లీ పాదయాత్ర

బైంసా ప్రజల నుండి నన్ను దూరం చేయలేరు

టిఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా బైంసా పాదయాత్ర ఆపలేరు

యాత్ర కొనసాగితే సిఎం కేసీఆర్‌పై ప్రజలు తిరుగుబాటు చేస్తారని భయం

ఎంపి బండి సంజయ్‌కుమార్

**కరీంనగర్ / జగిత్యాల ప్రతినిధి, ప్రభాతవార్త:** టిఆర్ఎస్, ఎంఐఎం ఎన్ని కుట్రలు చేసినా బైంసా పాదయాత్ర ఆపలేరని, అమ్మవారి దయతో మళ్లీ ఐదో విడత పాదయాత్రను ప్రారంభిస్తున్నానని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా సోమవారం కరీంనగర్ నుండి నిర్మల్ వెళుతుండగా మార్గ మధ్యలో జగిత్యాలలో బండి సంజయ్‌కుమార్‌కు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికి పాదయాత్రకు అనుమతి లభించినందున, టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు.

2 లో..

### డిసెంబర్ 8 వరకు

## కొత్త ఓటరు నమోదు, చేర్పులకు అవకాశం



జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

2 లో..

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** డిసెంబర్ 8 వరకు నూతన ఓటరు నమోదు, డ్రాఫ్ట్ జాబితాలో మార్పులకు అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. సోమవారం తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయ చీఫ్ కన్సల్టెంట్ భవాని శంకర్‌లతో కలిసి ఓటరు జాబితా రూపకల్పనపై రివ్యూ నిర్వహించారు.

## నిఘా నీడలో

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు




2 లో..

- రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించే తీరు తగ్గుతుంది
- వైద్యుల, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుంది

**సిరిసిల్ల, ప్రభాతవార్త :** గవర్నమెంట్ ఆసుపత్రుల్లో ఉన్న సిబ్బంది పనితీరు మెరుగుపరిచి పేద ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడం ప్రాథమిక వైద్య కేంద్రాలపై పటిష్ట పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు జిల్లాలోని పిహెచ్‌సి ఆసుపత్రుల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేశారు.

## జాతీయ కరాటే పోటీల్లో ఓవరాల్ ఛాంపియన్‌గా మంథని విద్యార్థులు

మంథని - ప్రభాతవార్త

జాతీయ కరాటే పోటీలో ఓవరాల్ ఛాంపియన్‌గా మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే విద్యార్థులు నిలిచారని కోచ్ కావటి సమ్మయ్య తెలిపారు. ఆదివారం కరీంనగర్‌లోని అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటేపోటీలో మంథనికి చెందిన జపాన్ షిటోరియా కరాటే అకాడమి విద్యార్థులు సబ్‌జూనియర్స్ వ్యక్తిగత కటా విభాగలాల్లో అత్యంత ప్రతిభ కనభర్చి ఎక్కువ మాడల్ ్స సాదించి ఓవరాల్ ఛాంపియన్ షిప్ కైవసం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎక్కువ మెడల్స్ సాధించిన విద్యార్థుల్లో ఆర్. విశాలి, ఆర్.వైష్ణవి, పి. భవాని, బి.సాత్విక, కె. అశ్వినిబాబు,ఏ. అభిరాం, కె. సాయి వతన్, కె. యశ్వంత్ ఉన్నారని ఆయన తెలిపారు. కాగా ఓవరాల్ ఛాంపియన్ షిప్ ట్రోఫిని కాయ్ ఇండియా జాయింట్ సెక్రటరీ, తెలంగాణ జనరల్ సెక్రటరీ ఇప ్ప శ్రీనివాసులు అందజేయగా పతకాలు సాధించిన విద్యార్థులను సినీనటుడు సుమన్, తెలంగాణ జపాన్‌షిటోరియా కరాటే అసోషియేషన్ అధ్యక్షుడు పాపయ్య, వర్కింగ్ ప్రసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య, ఇన్స్ట్రక్టర్ నాగెల్లి రాకాశ్; ఎం. హాసిని, సీనియర్ కరాటే మాస్టర్ ్స రాజిరెడ్డి, రమేశ్‌లు



## నేరాలు-దారుణాలు

## ఆశ్రమపాఠశాలకు విరాళం అందించిన కాకతీయ పాఠశాల విద్యార్థులు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాల విద్యార్థులు పెద్దమనసు




చాటుకుని ఆనాథ ఆశ్రమ పాఠశాల విద్యార్థుల కోసం రూ. 25,026 నగదును సోమవారం విరాళంగా అందించారు. గోదావరిఖనికి చెందిన ఎండిహెచ్‌డబ్ల్యూఎల్‌ఎస్ ఆనాథ ఆశ్రమంలోని విద్యార్థులకు తమవంతుగా పాఠశాల విద్యార్థులు తమ వంతుగా ఈ విరాళాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రదీప్‌రెడ్డి చేతులమీదుగా ఆనాథ ఆశ్రమ పాఠశాల నిర్వాహకురాలు రమణమ్మకు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు రవిందర్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి , శ్రావణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభివృద్ధికోసం పోరాటం చేసిన మహనీయుడు పూలే

### - డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్

మంథని - ప్రభాతవార్త

సామాజిక అసమానతలపైన అణగారిన వర్గాల అబివృద్ధికోసం నిరంతం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బా పూలే అని ఆయన అడుగు జాడల్లో అందరు నడవాలని డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్ అన్నారు. సోమవారం మహాత్మా జ్యోతి బా పూలే వర్ధంతి వేడులకను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిసి సెల్ ఆద్వర్యంలో నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక ఉద్యమ కారునిగా జ్యోతి బా పూలే జీవితం ఉంటుందని ఆయన జీవితం ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఆనాడే విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ డివిజన్ అధ్యక్షుడు గోటికార్ కిషన్, మంథని మున్సిపల్ అధ్యక్షుడు భండారి ప్రసాద్, మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేశ్‌రెడ్డి, నాయకులు మాచిడి రవితేజగౌడ్, రామూర్తి, అయిలి శ్రీనివాస్, దొరగోర్ల శ్రీనివాస్‌యదవ్, ఆరెల్లి కిరణ్‌గౌడ్, మంథని శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, తోకల మల్లేశ్, కుడుదుల వెంకన్న, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థులకు షూల పంపిణీ

మంథని - ప్రభాతవార్త

ఎసై ్స, కానిస్టేబుల్ ఉదో ్యగాలకు రిటర్న్ పరీక్షలో ఎంపికై ఫిజికల్ టెస్టులకు ఎంపికైన అభ్యర్థులకు చందుపట్ల అనసూయమ్మ ట్రస్టు



ఆధ్వర్యంలో సోమవారం షూలను పంపిణీ చేశారు. అనసూయమ్మ ట్రస్టు అధ్యక్షుడు బిజెపి రాష్ట్ర నాయకుడు చందుపట్ల సునిల్‌రెడ్డి ఆద్వర్యంలో ఎసై ్స, కానిస్టేబుల్ అభ్యర్థులకు సునిల్‌రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు చిలువేరి సతీష్‌కుమార్, సబ్బని సంతోష్, పోతరవేన క్రాంతికుమార్, పబ్బ తిరుపతి, పార్వతి విష్ణు తదితరులు ఉన్నారు.

## రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలని సమస్యలను పరిష్కరించండి

### - ఆర్డీవోకు వినతిపత్రం అందించిన సర్పంచ్ శ్రీనివాస్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలంలోని రచ్చపల్లి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు రచ్చపల్లి సర్పంచ్ కనవేన శ్రీనివాస్ సోమవారం ఆర్‌అండ్‌ఆర్ అధికారి ఆర్డీవో వీరబ్రహ్మాచారికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్లడుతూ ఆర్‌అండ్‌ఆర్ కాలనిలో ఇంటర్‌లైన్ రోడ్డునుండి మేన్ రోడ్డుకు లింక్‌లేనందున అదేవిధంగా స్మశానవాటికకు వెళ్లటానికి రోడ్డులేకపోవటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీటిని వెంటనే పరిష్కారం చేయాలని ఆయన కోరారు. తమ వినతికి స్పందించిన ఆర్డీవో వెంటనే సింగరేణి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ తగిన చర్యలు తీసుకోవాలని కోరుతామని తమకు హామి ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎవో రవీందర్, సింగరేణి ఎస్టేట్ అధికారి కనవేన ఐలయ్య, గుర్రం సాయి తదితరులు ఉన్నారు.



## మంథనిలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రబాతవార్త

మహాత్మా జ్యోతిరావు పూలే 132వ వర్ధంతి వేడుకలను సోమవారం మంథనిలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు స్తానిక పూలే విగ్రహం వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ పూలే ఆశయసాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. పూలే జీవితాన్ని ఆధర్శంగా తీసుకుని తమ నాయకుడు జడ్పీ చైర్మన్ పుట్ట మధు ముందుకు సాగుతున్నాడని వారు అన్నారు.ఈ కార్య క్రమంలో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, సర్పంచ్‌ల ఫోరం అద్యక్షుడు కనవేన శ్రీనివాస్, బహుజనసేన రాష్ట్ర ఉపాధ ్యక్షుడ తగరం శంకర్‌లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు ఆకుల కిరణ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## మహాత్మజ్యోతిరావుపూలే వర్దంతి వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త:** ఎబివిపి చొప్పదండి శాఖ ఆద్వర్యంలో స్థానిక ఎన్‌టిఆర్ చౌరస్తా వద్ద మహాత్మజ్యోతిరావుపూలే వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మునిగంటి రాజు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సామాజిక విప్లవకారుడు జ్యోతిరావుపూలే అని అన్నారు.దేశంలో అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి సమాజంలో సగభాగమైన మహిళలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందదని బావించారు. స్త్రీలు విద్యావంతులు కావాలని బావించి, దేశంలోనే తొలి బాలిక పాఠశాలను ప్రారంభించారు. సత్యశోధన మండలిఏర్పాటు చేసి ప్రజల తరుఫున ప్రశ్నించే గొంతుకయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ఉపాధ్యాక్షులు ఎనగందుల అక్షయ్, నగర ఎస్‌ఎఫ్‌డి కన్వీనర్ రాజన్నల రాజు, నగర సంయుక్త కార్యదర్శులు జాప కుమార్, పిట్టల శ్రీనివాస్, కార్యకర్తలు అజయ్, త్రినేష్, పాల్గొన్నారు.



## కల్వర్టు ఏర్పాటు చేసి వార్డు ప్రజల సమస్యను పరిష్కారం

మంథని - ప్రభాతవార్త

మంథని మున్సిపల్‌పరిధిలోని మర్రివాడలో కల్వర్టు చెడిపోవటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుండగా సమస్యను మున్సిపల్ చైర్మన్‌పర్సన్ పుట్ట శైలజ దృష్టికి తీసుకెళ్లగా వాటిని చైర్‌పర్సన్ ఆదేశాల మేరకు మున్సిపల్ వైస్‌చైర్మన్ ఆరెపల్లి కుమార్, స్థానిక కౌన్సిలర్ వికె రవి ఆధ్వర ంలో నూతన కల్వర్టును ఏర్పాటు చేశారు. గత కొద్ది రోజుల నుండి కల్వర్టు చెడిపోవటంతో వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కాగా సోమవారం కల్వర్టు వద్ద నూతన పైప్‌లైన్ వేసి కల్వర్టును ఏర్పాటు చేశారు. వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస ్యను వెంటనే పరిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్‌కు, వైస్‌చైర్మన్‌కు, కౌన్సిలర్‌కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



## 132 మహాత్మ జ్యోతిరావుపూలే వర్ధంతి వేడుకలు

చొప్పదండి (ప్రభాతవార్త):
పట్టణంలోని డా.బి.ఆర్. అంబేద్కర్‌విగ్రహం వద్ద అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావుపూలే 132వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మహాత్మాజ్యోతిరావుపూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతోపాటు మహిళోద్ధరణకు కృషి చేస్తారని అన్నారు. 1873 సెప్టెంబరు 24 న పూలే తన అనుచరులతో కలిసి దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేశారని అన్నారు. అనుగారిన వర్గాల అభ్యున్నతి కోసం పని చేసిన సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చని అన్నారు. లాగ్రెంజ్‌లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒకముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారు. అతను అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలోమహిళా విద్యకు మార్గదర్శకులని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి సాంబయ్య, కౌన్సిలర్లు కొత్తూరి మహేష్, సంద్య మల్లేశం, మానస గంగయ్య, కొత్తూరి నరేష్, మాజీ ఎంపిటిసితోటేటి రత్నం, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు లోక రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు సదానందం, చెట్టిపల్లి పద్మ,కడారి రాజలింగం, చల్ల కృష్ణ, ప్రసాద్, బిలరాజ్, ప్రశాంత్, హరీష్, శ్రీనివాస్, అనిల్, అజయ్, కొమురయ్య, అమరేందర్, రవి, టింకు, సంతోష్, మనోహర్,పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

### - మున్సిపల్ కమీషనర్ శాంతికుమార్

చొప్పదండి (ప్రభాతవార్త):
పురపాలక సంఘం చొప్పదండి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) టిఎల్ఎఫ్ దుర్గాభవాని పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పిట్టల పద్మ



ఆధ్వర్యంలో సర్వసభ్యసమావేశంనిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ హాజరైవారు మాట్లాడుతూ టిఎల్ఎఫ్ ఒబిలతో 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబందించిన ఆర్థిక లావాదేవీలపై చర్చిస్తూ మహిళా సంఘాల ద్వారా స్వయంసహాయక ఉపాధి పథకాల ద్వారా కలిగే ఉపయోగాలకు ఆర్థికాభివృద్ధి పై వివరించారు. అనంతరం షీటీమ్ ఎఎస్సై విజయమణి సిబ్బంది ఆధ్వర్యంలో మహిళల రక్షణ ఈవ్‌టీజింగ్ పై అవగాహన కల్పించి కంప్లైంట్ చేసే విధానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎమ్ సిత్రీవాణి, ఎడిఎంసి మానస, మెప్మా డిఇఒ ప్రశాంత్, టిఎల్ఎఫ్ ఆర్‌పి భారతి, టిఎల్ఎఫ్ కార్యదర్శి కనకలక్ష్మి, టిఎల్ఎఫ్ ఉపాధ్యాక్షురాలు షాహేద, మెప్మా ఆర్పీలు ఒబిలు పాల్గొన్నారు.

## జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళం

చొప్పదండి (ప్రభాతవార్త):
చొప్పదండి పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న జ్ఞాన సరస్వతి ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందజేసి భక్తిని చాటుకున్నారు. ఈ మేరకు పట్టణంలోని యూనియన్ బ్యాంకులో విధులు నిర్వహిస్తున్న మునిగంటి శ్రీనివాస్ మంజుల దంపతులు 15116 రూపాయలను ఆలయ నిర్వహకులకు అందజేశారు. అలాగే వారి కుమారుడు మునిగంటి వినయ్‌హర్ష జ్ఞాపకర్థం 10116 రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు మాట్లాడుతూ డిసెంబర్ 6 నుండి 9 వరకువిగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను నిర్వహిస్తున్నామని అన్నారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈకార్యక్రమంలో నిర్వహకులు సింహచలం జగన్‌మోహన్‌స్వామి, సంబోజి శేఖర్, పుల్యాల లక్ష్మారెడ్డి, గుర్రం ఆనందరెడ్డి, మెలుమురి రమేష్, తిప్పర్తిశ్రీనివాస్, కుర్మచలం రత్నాకర్, నాగోతూ వినోద్‌కుమార్, తమ్మడి కనకరాజు, కునమల్ల దేవానంద్, తదితరులు పాల్గొన్నారు.



## ఇద్దరు బాధితులకు ఎల్ఓసి అందజేత

ముత్తారం, (ప్రభాతవార్త):
హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్న ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన గంజి జస్విక, ఒడేడు గ్రామానికి చెందిన మొగిలి రాకేష్‌లకు సిఎంఆర్ఎఫ్ ద్వారా ఎల్ఓసి మంజూరు అయ్యింది. వైద్య ఖర్చుల కోసం వీరు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వైద్య ఖర్చులకు ముందస్తుగా ఎల్ఓసి కింద జస్వికకు ఒక లక్షల రూపాయలు, రాకేష్‌కు ఒక లక్ష రూపాయలు మంజూరు అయ్యింది. కాగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకుడు నాగరాజు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బాధితుల కుటుంబ సభ్యులకు ఈ ఎల్ఓసిలను అందజేశారు. ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అడవి శ్రీరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ్య పనులు

ముత్తారం, (ప్రభాతవార్త):
ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జడ్పిహెచ్ఎస్



పాఠశాలలో సోమవారం సర్పంచ్ తుంగాని సమ్మయ్య యాదవ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందిచే పాఠశాల ఆవరణలో పేరుకుపోయిన చెత్తా చెదారం, పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగింపజేసి పారిశుద్ధ్యం పనులు చేయించారు. విద్యార్థులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్య పనులు చేయించినట్లు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రావు, సదానందం, అనిల్ కుమార్, మైపాల్ రెడ్డి, రాజయ్య, రవి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## ఆదివరహా స్వామిని దర్శించుకున్న టిఎస్‌టిఎస్ మాజీ చైర్మన్ రాకేష్

కమాన్‌పూర్, (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఆదివరహస్వామి క్షేత్రాన్ని



టిఎస్‌టిఎస్ మాజీ చైర్మన్ చిరుమిళ్ల రాకేష్ సోమవారం దర్శించుకున్నారు. అయ్యప్ప మాలాధారణలో ఉన్న ఆయన ఆదివరహా స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాబోయే కాలంలో మరింత ఈ క్షేత్రం మరింత అభివృద్ధి చెందదంతోపాటు తెలంగాణ రాష్ట్రంలో ప్రముఖ దివ్యక్షేత్రంగా బాసిల్లుతుందని అన్నారు. ఆయన వెంట తెరాస మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, డైరెక్టర్లు దండె కనకరత్నం, భూపల్లి జ్యోతి, కొలిపాక లక్ష్మి, నాయకులు నక్క శంకర్, గడప క్రిష్ణమూర్తి, ఉప్పు శివ కుమార్, బోయిని మనోజ్, విద్యాసాగర్, గాజు అరుణ్ తదితరులున్నారు.

## డిసెంబర్ 18న ఎస్‌టియు 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలు

కమాన్‌పూర్, (ప్రభాతవార్త):
రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 18న ఎస్‌టియు సంఘం 75 వసంతాల వజ్రోత్సవ వేడుకలన జిల్లా కేంద్రంలో నిర్వహించబోతున్నట్లు జిల్లా అధ్యక్షులు మేరుగు సతీష్ తెలిపారు. కమాన్‌పూర్ మండలంలోని వివిధ పాఠశాలలను సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా సందర్శిస్తూ ఎస్‌టియు 75వసంతాల వజ్రోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల శాఖ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్, పాలకుర్తి మండల శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు కన్నూరి ఆనంద రావు తదితరులున్నారు.



కోరుట్ల వార్త

## ఎండిహెచ్‌డబ్ల్యూఎస్‌కు విరాళం అందజేత

కమాన్‌పూర్, (ప్రభాతవార్త):
గోదావరిఖనిలోని ఎండిహెచ్‌డబ్ల్యూఎస్ అనాథ పిల్లల ఆశ్రమంకు



కమాన్‌పూర్ మండల కేంద్రంలోని కంఫార్ట్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో రూ.15వేల విరాళాన్ని సోమవారం అందజేశారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి సేకరించిన ఈ డబ్బును విరాళంగా అం ద జేశారు. చెక్ రూపంలో సదరు సంస్థ నిర్వహకుడు పోచంపల్లి రాజయ్య రమణమ్మలకు పాఠశాల కరస్పాండెంట్ ఆర్నకొండ సౌమ్య వినయ్ కుమార్‌లు అందజేశారు. విరాళాలు సేకరించి సంస్థ విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో భారతి, శ్రీలత, అనూష, తిరుమల తదితరులున్నారు.

## మహాత్మ జ్యోతి రావు పూలే వర్ధంతి

కమాన్‌పూర్, (ప్రభాతవార్త):
మండలంలోని సిద్దిపల్లె గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం మహాత్మ జ్యోతి రావు పూలే 132వ వర్ధంతి వేడుకలను బిసి సంక్షేమ శాఖ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల హక్కుల సాధన కోసం పోరాడిన ధీరుడు పూలే అని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, మండల అధ్యక్షులు పొన్నం నవీన్ కుమార్, సర్పంచ్ తాటికొండ శంకర్, వార్డు సభ్యులు కందుల స్వరూప, కార్యదర్శి వికాస్, నాయకులు కందుల రవి తదితరులున్నారు.

## అమ్మవారికి మకర తోరణం బహూకరణ

చందుర్తి, (ప్రభాతవార్త) :
చందుర్తి మండల కేంద్రంలోని మహాలక్ష్మి దేవాలయంలో అమ్మవారికి స్థానిక అయ్యప్ప గురుస్వామి మేడిశెట్టి రాజయ్య మకర తోరణాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో అధ్యక్షులు తిప్పని శ్రీనివాస్, మొగిలయ్య, వెంకటేశం, రాజు, రాజేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలి





**- ప్రజావాణికి 19 ధరఖాస్తులు - జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి వెంటనే పరిష్కారం చూపాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులను ఆదేశించారు.సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో స్థానిక ఐఎంఏ హాల్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన 19 మంది ప్రజల సమస్యలకు సంబంధించిన ధరఖాస్తులను అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మకరందలతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజల నుండి అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి

మొదటి పేజీ తరువాయి...

**- పోక్సో కేసులో విచారణ వేగవంతం చేయాలి - పిటిషనర్ల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి**
**- పోలీస్ కమీషనర్లు, జిల్లా ఎస్పీలతో నేర, ఫంక్షనల్ వర్టికల్, ఎచ్ఆర్ఎమ్ఎస్, సైబర్ క్రైమ్‌ల సమీక్ష నిర్వహించిన రాష్ట్ర డిజిపి మహేంధర్‌రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** పెండింగ్‌లో ఉన్న కేసులు త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర డిజిపి మహేంధర్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర డిజిపి ఎం.మహేంధర్‌రెడ్డి, జిల్లాల ఎస్పీలతో, పోలీస్ కమిషనర్లతో పెండింగ్ ఉన్న కేసుల గురించి, ఫంక్షనల్ వర్టికల్, ఎచ్ఆర్ఎమ్ఎస్, సైబర్ క్రైమ్‌ల గురించి డిజిపి కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ పెండింగ్ కేసులు,క్రైమ్ ఎగినెస్ట్ ఉమెన్,ఎస్సీ,ఎస్టీ గ్రెవ్ కేసులపై పోలీస్ అధికారులు తీసుకున్న ప్రత్యేక చొరవతో పెండింగ్ కేసుల్లో పురోగతి సాధించారని అన్నారు.కొత్త కేసులతో పాటు దీర్ఘకాలంగా పెండింగ్ కేసులను సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్ని స్థాయిల అధికారులు పని చేయాలన్నారు.కోర్టు కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా ట్రయల్ సమయంలో పోలీస్ అధికారులు సంబంధిత కోర్టులకు వెళ్లి గ్రేవ్,నాన్ గ్రేవ్,మహిళలకి సంబంధించిన కేసులలో సాక్ష్యాలను మోటివేట్ చేయాలని సూచించారు.కోర్టుస్టే ఉన్న కేసుల్లో జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత కోర్టులకు హాజరై కేసును త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని ప్రతి కేసుకు సంబంధించి డిఎస్పీలు,యూనిట్ ఆఫీసర్‌లు మానిటర్ చేయాలని సూచించారు.పోక్సో యాక్ట్ కేసుల్లో విచారణ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.నేరస్తులకు శిక్షల శాతం పెంచే విధంగా అధికారులు చర్యలు ఉండాలని ప్రతి గ్రేవ్ కేసులలో ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి కోర్టులో ట్రయల్ నడిచే సమయంలో సాక్షులను బ్రీఫ్ చేయాలని సూచించారు. సిబ్బందికి సంబంధించిన వర్టికల్స్ పై డిజిపి సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఎస్పీలు రామానుజన్, ప్రకాష్, రవీంధ్రరెడ్డి,ఎఓ అమర్నాథ్, ఎస్బీ, డిసిఆర్బీ, ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, మల్లయ్య, సిఐలు కృష్ణకుమార్, కిషోర్ కోటేశ్వర్,ఆర్ఐలు వామనమూర్తి, నవీన్, ఐటీ కోర్, డిసిఆర్‌బి సిబ్బంది పాల్గొన్నారు.

# విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి - కోరుకంటి విజయమ్మ 4వ వర్ధంతి**
**- గోదావరిఖనిలో పలు సేవా కార్యక్రమాలు**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** విజయమ్మ ఫౌండేషన్‌ను తన సతీమణి స్వర్గీయ కోరుకంటి విజయమ్మ గుర్తు ఏర్పాటు చేసి, రామగుండం ప్రాంతంలో పేదల కోసం విస్తృతంగా అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని రామగుండం ఎమె మ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. స్వర్గీయ కోరుకంటి విజయమ్మ 4వ వర్ధంతి సందర్భంగా స్థానిక గోదావరి తీరం వద్దఉన్న ఆమె స్మృతి చిహ్నాన్ని సోమవారం ఎమ్మెల్యే, ఆయన కుటుంబ సభ్యులు సందర్శించి నివాళి అర్పించి, అనంతం విజయ మ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చందర్, ఫౌండేషన్ అధ్యక్షులు కోరుకంటి మణిదీప్ లక్ష్మి స్నేహిత, ఉపాధ్యక్షురాలు కోరుకంటి ఉజ్వల విజయమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఎస్సీ కార్పొరేషన్ విజయమ్మ ఫౌండేషన్ ద్వారా 100 మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. 36 మంది క్యాన్సర్ బాధితులకు ఒక్కొక్కరికి 521 రూపాయలు అందించారు. అదేవిధంగా గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వంద మంది ఫౌండేషన్ సభ్యులు రక్తదానం చేయగా, అనంతరం వారికి ఎమ్మెల్యే రక్తదాత పత్రాన్ని అందజేశారు. తదనంతరం ఆసుపత్రిలో టిపాస్ స్కాన్ మిషన్‌ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పోలీసు ఉద్యోగాల కోసం శిక్షణ పొందుతున్నఅభ్యర్థులకు స్థానిక గోదావరిఖని జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ఉచితంగా ట్రాక్ సూట్స్, షూలను ఎమ్మెల్యే చందర్, ఎసిపి గిరి ప్రసాద్‌లు అందజేశారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, జడ్పిటిసి ఆముల నారాయణ, గోదావరిఖని వన్‌టౌన్ సిఐలు రమేష్‌బాబు, ప్రసాద్ రావు, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆర్గనైజర్ మూల విజయారెడ్డి, కార్పొరేటర్లు పెంట రాజేష్, కుమ్మరి శ్రీనివాస్, ఇంజపురి పులేందర్, బాలరాజ్‌కుమార్, దాతు శ్రీనివాస్, కల్వచర్ల క్రిష్ణవేణి భూమయ్య, పాముకుంట్ల భాస్కర్, దొంత శ్రీనివాస్, కొమ్ము వేణుగోపాల్, బాదె అంజలి, కవిత సరోజిని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# ముగిసిన ఉత్తర తెలంగాణ స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు

**- విజేతలుగా వరంగల్, మంచిర్యాల్ టీంలు**




**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని ఈ నెల 26, 27వ తేదీల్లో స్థానిక భీమునిదుబ్బలోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉత్తర తెలంగాణ స్థాయి బ్యాండ్మింటన్ టోర్నీని ఆదివారం రాత్రితో ముగిసినట్లు రైల్వే వాకర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గుంటుక చంద్రప్రకాష్, అధ్యక్షుడు పడాల నారాయణగౌడ్, ఆర్ఎస్.రావులు పేర్కొన్నారు. స్థానిక ఇండోర్ స్టేడియంలో రెండు రోజుల పాటూ బ్యాట్మింటన్ పోటీలు పోటాపోటీగా సాగగా, ఫైనల్ మా య్చ్‌లో షఫీ టీం వరంగల్ మొదటి బహుమతి రూ. 10వేలు, సాయి టీం మంచిర్యాల్ ద్వితీయ బహుమతి రూ.5వేలు, వంశీ క్రిష్ణ టీం కామారెడ్డి రూ. 3వేలు, ప్రశాంత్ టీం రూ. 2వేలు అందించారు. ఉత్తర తెలంగాణ స్థాయి బ్యాట్మింటన్ పోటీలను విజయవంతం చేసిన నిర్వాహకులకు, సహకరించిన క్రీడాకారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార ్యక్రమంలో నిర్వాహకులు అల్లె సహదేవ్, కటుకం జగదీశ్వర్, శ్రీనివాస్‌రావు, సత్యపాల్, పోతుగంటి శ్రీనివాస్, సతీష్‌రావు, తిరుమల్, రాజరెడ్డి, మురళి, నరేష్, ప్రదీప్, శేఖర్‌లు పాల్గొన్నారు.

# రైతాల్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సీజన్ మిషన్ అందజేత



**- ఆసుపత్రికి ఆక్సీజన్ మిషన్ అందజేసిన ఎంపీపీ పడగల మానస**

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల కేంద్రంలో రైతాల్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో తంగళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.50 వేల విలువ గల ఆక్సీజన్ మిషన్‌ను వితరణ చేయగా ఎంపీపీ పడగల మానస చేతుల మీదవుగా ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సీజన్ మిషన్‌ను అందజేసిన రైతాల్ స్వచ్ఛంద సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పడగల మానస రాజు, ఎంపీటీసీ కోడి అంతయ్య, సర్పంచ్ అంకారపు అనిత, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, టిఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు బండి జగన్, ప్రధాన కార్యదర్శి నూలుగొండ శ్రీనివాస్, వార్డు సభ్యులు రెడ్డి పర్శురాములు, యూత్ నాయకులు నేరెళ్ల అనిల్, డాక్టర్ సంతోష్, సూపర్‌వైజర్లు రాజేందర్, శారద, ఫార్మసిస్టు రాజం, తదితరులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్‌లో ఘనంగా జ్యోతి బాపూలె వర్ధంతి వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:** సమాజాభివృద్ధికై చేయూతనివ్వడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని,సామాజిక స్పృహ ప్రతి ఒక్కరికి చాలా అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు.మహాత్మా జ్యోతి బాపూలె వర్ధంతిని పురస్కరించుకొని కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో స్కూల్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరికి వసతులను కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించి,శాంతి స్థాపనకై చేయూతనివ్వాలని తెలిపారు. నేడు సమాజంలో వెలువడుతున్న వివిధ రకాల మార్పులకు ప్రతి ఒక్కరు అనుగుణంగా కృషి చేయాలని,ఉత్తమమైన సమాజ నిర్మాణానికై ముందడుగు వేయాలని సూచించారు.జ్యోతీ బాపూలే బాల్యం నుండే సమాజ హితంగా మెదలారని,సమాజాభివృద్ధి కార్యక్రమంలో అగ్రగామిగ నిల్చాడని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని అన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# నిరుపేదల కుటుంబానికి 1.75 లక్షల ఎల్వోసి అందించిన మంత్రి కొప్పుల ఈశ్వర్



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన ఒల్లాల నారాయణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న గొల్లపల్లి ఎంపిపి నక్క శంకరయ్య,రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు తెలుపగా,మంత్రి వారి ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని నిమ్స్ ఆసుపత్రి నుండి మంజూరు అయిన 1.75 లక్షల విలువ గల ఎల్వోసి చెక్కును హైదరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎంపిపి నక్క శంకరయ్య ఆధ్వర్యంలో లబ్దిదారుల కుటుంబ సభ్యులకు మంత్రి కొప్పుల ఈశ్వర్ అందించారు. ఎల్వోసి రావడానికి కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎంపిపి నక్క శంకరయ్యకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### చుక్క రామయ్య స్కూల్ జగిత్యాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీటీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు షీటీం ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో చుక్క రామయ్య స్కూల్ జగిత్యాలలో షీటీం ఆధ్వర్యంలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు.విద్యార్థిని,విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ఒకవేళ సైబర్ నేరానికి గురి అయినట్లయితే వెంటనే టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కి లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని అవగాహన కల్పించారు.సైబర్



నేరాల గురించి విద్యార్థులు తమ ఇంట్లో ఉన్న తల్లిదండ్రులకు ఇరుగుపొరుగు వారికి సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.అదేవిధంగా జిల్లాలో మహిళలు హక్కులు,రక్షణకు షీటీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన,ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీటీం పోలీస్ హెల్ప్ లైన్ నంబర్ 7330711080 కు లేదా డయల్ 100 కు కాల్ చేయాలన్నారు.అదే విధంగా షీటీం పని విధానం,పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, అమ్మాయిల వేధింపులు,పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో షీటిమ్ ఎఎస్ఐ వాలీబాగ్,మహిళా కానిస్టేబుల్స్ సౌజన్య, పూజిత, ప్రిన్సిపల్ శివరామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు వెలుగు జాతీయ సాహిత్య పురస్కారంకు ఎంపికైన నేరోజు రమేశ్



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్లు పట్టణానికి చెందిన తెలుగు వెలుగు సాహితీ వేదిక తమ సంస్థ పదవ వార్షికోత్సవ వేడుకలను డిసెంబర్ 4వ తేదీన హనుమకొండలోని గ్రేటర్ వరంగల్‌లో నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లెళ్ల గ్రామానికి చెందిన కవి, రచయిత నేరోజు రమేశ్‌ను తెలుగు వెలుగు జాతీయ విశిష్ట సాహితీ సేవారత్నం పురస్కారానికి ఎంపిక చేశారు. కవి, రచయిత నేరోజు రమేశ్ గత దశాబ్ద కాలంగా సాహితీరంగంలో చేస్తున్న సాహితీ సేవల్ని గుర్తించి పురస్కారంతో సత్కరించనున్నట్లు ఆ సంస్థ అధ్యక్షులు బ్రహ్మశ్రీ పోలోజు రాజ్ కుమార్, కార్యనిర్వహాఖ కమిటీ సభ్యులు వలబోజు మోహన్‌రావు, అప్పినపల్లి భాస్కరాచారిలు తెలిపారు. ఈ సందర్భంగా నేరోజు రమేశ్‌ను రాజన్న సిరిసిల్ల జిల్లా రచయితల సంఘం అధ్యక్ష కార్యదర్శులు ఎలగొండ రవి, డా.వాసరవేణి పర్శరాం, సి.సా.సా. అధ్యక్షులు పోరండ్ల మురళీధర్, డాక్టర్ జనపాల శంకరయ్య, వెంగల లక్ష్మణ్, బూర దేవానందం, ఆడెపు లక్ష్మణ్, ముడారి సాయి, రవి తదితరులు అభినందించారు.

# సీసీ రోడ్డు పునర్నిర్మాణం నిధులు కేటాయించాలని కలెక్టర్‌కి విన్నపం

### - గతంలోనే ప్రచురించిన వార్త





## గజానికో గొయ్యి

వర్షాలకు మడుగుల్లా మారుతున్నాయి
ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణం

రామగిరి-ప్రభాతవార్త

**రామగిరి, నవంబర్28, ప్రభాతవార్త:** మండలంలోని కల్వచర్ల గ్రామం నుంచి లొక్కకేసారం వెళ్ళే ప్రధాన సీసీ రోడ్డుపై నుంచి అధిక లోడుతో భారీ వాహనాలు నడవడం వల్ల గజానికో గుంతలు ఏర్పాడ్డాయని దీంతో ప్రజల ప్రయాణం నరకప్రయాణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేసింది. అనంతరం సర్పంచ్ గంట పద్మ ఈ రోడ్డును పునర్నిర్మాణంకు నిధులను కేటాయించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణకు విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే పెద్దపల్లి జిల్లా రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామా సర్పంచ్ గంట పద్మ సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణను కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామం కల్వచర్ల నుంచి మారో గ్రామం లొక్కకేసారంకు వేళ్లే సీసీ రోడ్డు దారి కూడా ఇదే అని, కాగా ఈ సీసీ రోడ్డు గత 22సంవత్సరాల క్రితం వేయడం జరిగిందని. గత మూడేళ్ల నుంచి ఈ సీసీ రోడ్డుపై గుంతలు ఏర్పాడుతూ ప్రస్తుతం ఈ ప్రధాన సీసీ రోడ్డుపై గజానికో గుంతలు ఏర్పాడ్డాయని అన్నారు. దీంతో ప్రజల ప్రయాణం నరకప్రయాణంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఈ రహదారి గుండా మారో గ్రామం లొక్కకేసారం ప్రజలు వినియోగించుకుంటారని, అదే విధంగా ఈ ప్రాంతంలో ఉన్న పురాతనమైన గుట్టల వద్దకు ప్రదేశాలకు వెళ్లే పర్యటకులు ప్రయాణం నరకప్రయాణంగా ప్రయాణిస్తూ పలువురు పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురై ప్రాణాలతో బయటపడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో సూమారుగా 8వేలపై జనాభా కలిగి ఉందని,నిరంతరంగా ఈరోడ్డు రెండు గ్రామాల ప్రజల వాడకంతో రద్దీగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తమ గ్రామంలోని ప్రజల, మారో గ్రామం లొక్కకేసారం ప్రజల వినియోగం. అదే విధంగా పురాతనమైన గుట్టల వద్దకు ప్రదేశాలకు వెళ్లే పర్యటకుల అవసారాలను గుర్తించి ఈ గజానికో గుంత పడిన రోడ్డును పునర్నిర్మాణం చేయాలని విన్నవించారు.

**గతంలోనే ప్రచురించిన వార్త:** అయితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని ప్రజల అసౌకర్యాల దృష్ట్యా గత జూన్ 23నే వార్త దినపత్రికలో సీసీ రోడ్డుపై ప్రత్యేకంగా "గజానికో గొయ్యి" అనే కథనంను ప్రచురించింది. అప్పటి నుంచి స్పందించని అధికారులతో నిత్యం కల్వచర్ల గ్రామంలోని ప్రజల అసౌకర్యాకు గురైతూనే ఉన్నారు. కాగా ప్రస్తుతం గ్రామ సర్పంచి గంట పద్మ స్వయంగా గ్రామంలోని ప్రజల తరుపున, మారో గ్రామం లొక్కకేసారం ప్రజల వినియోగార్థం అమె ఆవేదన వ్యక్తం చేసి కలెక్టర్‌కి విన్నవించారు. ఇప్పటికైనా తమ గ్రామంలోని ఈ ప్రధాన రోడ్డుకు ప్రత్యేక నిధులు కేటాయించి పునర్నిర్మాణం చేయాలని గ్రామా ప్రజలు ముక్తకంఠంతో గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఆల్ఫోర్స్ లో విద్యార్థులకు మాక్ పార్లమెంటుపై అవగాహన




**సుల్తానాబాద్, ప్రభాతవార్త :** మున్సిపల్ పట్టణంలోని స్థానిక ఆల్ఫోర్స్ హై స్కూల్లో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులచే మాక్ పార్లమెంట్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, పరిపాలనాపరమైన అంశాలపై అవగాహన కల్పించాలనేది ముఖ్య ఉద్దేశమన్నారు. పార్లమెంటులోని రెండు సభలలో దిగువ సభ అయిన లోక్సభను విద్యార్థులు ఎంతో ప్రతిభావంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లోక్ సభ స్పీకర్, ప్రధానమంత్రి, మంత్రి వర్గం, పార్లమెంటు సభ్యులు, ప్రధాన ప్రతిపక్షం సభ్యులుగా విద్యార్థులు ఎంతో చక్కగా పాల్గొన్నారు. ఈ మాదిరి పార్లమెంట్ నిర్వహణ వల్ల విద్యార్థులకు ఎవరెవరు ఎటువంటి బాధ్యతలు నిర్వర్తిస్తారో పూర్తి అవగాహన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి వారదులు జర్నలిస్టులు

### - ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**రామడుగు ప్రభాతవార్త:** సమాజంలో జరిగే సంఘటనలను ఎప్పటికప్పుడు ప్రజలకు ప్రభుత్వానికి చేరవేసే వారదులు జర్నలిస్టులేనని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు . సోమవారం దేశరాజుపల్లి గ్రామంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలకు ఆయన భూమి పూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతల్లోని జర్నలిస్టుల పత్రిక యాజమాన్యాలు పెట్టే టార్గెట్‌లుతట్టుకుని సమాజ శ్రేయస్సు కోసం వార్తలు సేకరించడం గొప్ప విషయమన్నారు. అక్రిడిటేషన్ సౌకర్యం కలిగిన ప్రతివిలేకరికి ఇండ్ల స్థలాన్ని మంజూరు చేస్తామని, ఇందులో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విలేకరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బకాయిల వసూళ్ళ లక్ష్యం చేరాలి

### - జగిత్యాల విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ



**మల్యాల, ప్రభాత వార్త:** వినియోగదారుకు నాణ్యతతో కూడిన విద్యుత్ సరఫరాతో పాటు విద్యుత్ బకాయిల పై కూడా సిబ్బంది దృష్టి సారించి శత శాతం బకాయిల లక్ష్యాన్ని చేరుకోవాలని జగిత్యాల జిల్లా విద్యుత్ సూపరిండెంట్ ఇంజనీర్ సత్యనారాయణ అన్నారు. ఆయన మల్యాల మండలం రామన్నపేట విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని కొండగట్టు పరిధిలో సిబ్బంది చేపట్టిన బకాయిల స్పెషల్ డ్రైవ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈ సత్యనారాయణ మాట్లాడుతూ... విద్యుత్ వినియోగదారులకు సంబంధించిన వివిధ కేటగిరీలకు బకాయిలను 100 శాతం బకాయిలను రాబట్టడంతో పాటుగా వినియోగదారులకు ఎటువంటి లోపం లేకుండా విద్యుత్ సరఫరాకు మెరుగునకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏఈ శ్రీనివాస్, లైన్ ఇన్స్పెక్టర్ జనార్ధన్‌తో పాటు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## వడ్డెరలను ప్రభుత్వం ఆదుకోవాలి

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్టు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిల మల్లు ఆదేశాల మేరకు సోమవారం వేములవాడ రూరల్ ఎమ్మార్వోకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ ఒకప్పుడు ఇళ్ళు నిర్మించాలంటే ముందుగా వడ్డెరులను సంప్రదించేవారు. ఇల్లుకు సరిపడా రాళ్ళు సరఫరా చేసేవారు. ప్రస్తుతం యంత్రాల వాడకంతో వడ్డెరులు పనిని కోల్పోయారు. జాయింట్ క్రషర్ మిషన్ల వినియోగంతో వీరి ఉపాధికి గండి పడుతుంది. పెద్ద పెద్ద క్వారీల వద్ద, ప్రాజెక్టుల వద్ద గుడిసెలను వేసుకొని జీవించే వీరి జీవితాలకు రక్షణ కొరవడింది. ప్రమాదవశాత్తూ ఏదన్నా ప్రమాదం జరిగితే వీరి గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. పనిచేసే ప్రదేశాల్లో వీరికి కనీస సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతో వైద్యం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రభుత్వం వీరిని బీసీలుగా గుర్తించినప్పటికీ సహజంగా సంచార జాతులు కావడంతో ఎస్టీల లక్షణాలు ఉన్నాయి. వీరిని ఎస్టీల్లో చేర్చాలనడానికి ప్రధాన కారణం లంబాడీలు, ఎరుకలు, యానాదులు, వడ్డెరలు వంటి వారిని విముక్తి జాతులుగా గతంలో పరిగణించారు. కాగా కాలక్రమేణా లంబాడీ, ఎరుకలు, యానాదులను ఎస్టీల్లో గుర్తించారు. కానీ వడ్డెరులను మాత్రం విస్మరించారు. తమను ఎస్టీల్లో చేర్చాలంటూ వడ్డెరులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కులస్తులు, సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు

**చందుర్తి, ప్రభాతవార్త :**

మహాత్మాజ్యోతిరావు పూలే 132వ వర్ధంతి కార్యక్రమాన్ని చందుర్తి మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రధానోపాధ్యాయులు వికృతి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే అంటే ఆధునిక భారతదేశ సామాజిక వ్యవస్థను తెలుసుకోవడమే. భారతదేశంలో మహాత్మా అనే బిరుదాంకితుడు మహాత్మా జ్యోతిరావుపూలే. దేశంలో అసమానతలు లేని సమాజం కోసం అలాగే సమానత్వం హక్కుల కోసం అహర్నిశలు ఎనలేని కృషిచేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావుపూలే అని కొనియాడారు. ఆయన సేవలను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, సత్యశోధ అనే సంస్థ ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాల వారికి విద్యాబుద్ధులు అందించి చైతన్యవంతులను చేశారని, అలాగే పేదల జీవితాల్లో మార్పు కోసం ముఖ్యంగా మహిళల విద్యకోసం మహిళా అభ్యున్నతికి ఎంతో కృషిచేశారని, బడుగు బలహీన వర్గాల, మహిళల బతుకుల్లో అక్షరాలు వెలిగించిన మహనీయులు జ్యోతిరావు పూలే అని, బ్రాహ్మణీయ సంస్కృతికి, నిచ్చెన మెట్ల వర్ణ, కుల వ్యవస్థకు ప్రాణం పోసిన మనుస్మృతికి, సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా జ్యోతిరావు పూలే అవిశ్రాంతంగా పోరాటం చేసిండు. మమతానురాగాలు మానవీయ సమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషిచేశాడు. సైదాంతిక విద్యారంగాల్లో ఉద్యమాలను నిర్మించడం, వాటికోసం సంస్థలను నెలకొల్పడం వంటివి చేశాడన్నారు. పాఠ్య పుస్తకాల్లో పూలే చరిత్రను పాఠ్యాంశంగా పొందుపరచాలని, తద్వారా భావితరాలకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, సాహితి, మమత, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రమేష్‌బాబుతో వేములవాడ జర్నలిస్టులు...

### - పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన జర్నలిస్టులు

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ జర్నలిస్టులకు సంబంధించిన పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని జర్నలిస్టులు స్థానిక శాసన సభ్యులు డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబును కోరారు. సోమవారం సంగీత నిలయంలో సుమారు 35 మంది జర్నలిస్టులు ఎమ్మెల్యేను కలిసి జర్నలిస్టుల సమస్యలపై, సంక్షేమ పథకాలపై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల నివేశన స్థలాలు, జర్నలిస్టు కాలనీ రహదారి అంశం, దళిత జర్నలిస్టులకు దళితబంధు మంజూరుతో పాటు పత్రికల ప్రకటనల లాంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఎమ్మెల్యే రమేష్‌బాబు జర్నలిస్టుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ఉన్నతాధికారులతో మాట్లాడతానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా, సీనియర్ పాత్రికేయులు తాహేర్ పాషా, రేగుల దేవేందర్, రాపల్లి శ్రీనివాస్, రేగుల రాంప్రసాద్, కొలిపాక నర్సయ్య, నక్క బాబు యాదవ్, కొక్కుల శ్రీనివాస్, పాషా, టి.జనార్ధన్, శ్రీధర్, ఎండి అజీమ్, నరేష్, సంపత్, రాజేందర్, రజనీకాంత్, శ్రీకాంత్‌లతో పాటు వివిధ పత్రికల, ఛానల్ల జర్నలిస్టులు పాల్గొన్నారు.



## త్వరలో రాజన్న ఆలయ ట్రస్ట్...

### - రెండేళ్లపాటు కొనసాగే కమిటీకి పూర్తిస్థాయి నివేదిక సిద్ధం
### - శివరాత్రిలోగా నూతన కమిటీ

**వేములవాడ, ప్రభాతవార్త :**

దక్షిణకాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి ఆలయానికి త్వరలో పూర్తిస్థాయి కమిటీకి నివేదిక సిద్ధమైంది. రెండేళ్ల పాటు కొనసాగే ఆలయ ట్రస్ట్‌కు సంబంధించిన ఫైల్ ఉన్నతాధికారుల వద్ద సిద్ధంగా ఉంది. త్వరలో ఆలయ కమిటీకి ఆమోద ముద్ర పడనుంది. వచ్చే శివరాత్రిలోగా రాజన్న ఆలయానికి పూర్తిస్థాయి కమిటీ ఏర్పడుతోందని ఎమ్మెల్యే రమేష్‌బాబు తెలిపారు. తెరాస ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయలేదు. కరోనా నేపథ్యంలో రెండు మూడు సంవత్సరాల నుండి కరోనా నిబంధనలు అమల్లో ఉండేవి. ఆశావాహులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న రాజన్న ఆలయ ట్రస్టు ఎట్టకేలకు త్వరలో ఏర్పడనుంది. ట్రస్ట్ ఏర్పాటుకు వడివడిగా అడుగులు పడుతున్న విషయం తెలుసుకున్న ఆశావాహులు ఎమ్మెల్యే దృష్టిలో ఉండేందుకు నానా పాట్లు పడుతున్నారు. ఆయన నివాసం వద్ద రోజు రోజు కార్యకర్తలతో సందడిగా ఉంటుంది. పార్టీకోసం నిబద్ధతగా పనిచేసే వారికి ట్రస్టులో చోటు దక్కే అవకాశం ఉంటుందని ప్రతి సమావేశంలో నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే తెలుపుతూ వస్తూనే ఉన్నారు. ఏడాదిలోగా ఎన్నికలు రానున్న తరుణంలో పెండింగ్‌లో ఉన్న అన్ని నామినేటెడ్ పోస్టులను సర్కార్ భర్తీ చేస్తోంది. అందులో భాగంగానే వేములవాడ రాజన్న ఆలయ ట్రస్టును ఏర్పాటు చేస్తున్నారు.



## వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

**రుద్రంగి, ప్రభాతవార్త :**

తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిల మల్లు ఆదేశాల మేరకు వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ రుద్రంగి తహసీల్దార్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ



సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారు 40 లక్షల మంది వడ్డెరలను ప్రభుత్వం గుర్తించి న్యాయబద్ధమైన హక్కుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని, వడ్డెర విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టులకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈఎండి లేకుండా కేటాయించాలని, వడ్డెరలకు బండ క్వారీలపైన 20 శాతం హక్కులు కల్పించాలని, వడ్డెర కార్మికులు ప్రమాదవశాతూ_ వృత్తిలో మరణిస్తే 20 లక్షలు, గాయపడితే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేసిన నామినేట్ పదవులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యార్థి అధ్యక్షులు గొల్లని శేఖర్, మండల అధ్యక్షుడు గొళ్ళెం నర్సింగ్, నియోజకవర్గ ఇంచార్జి శివరాత్రి రత్నం, ఉపాధ్యక్షుడు గుంజె రాజేష్, గంగరాజం, కనకయ్య, జాను, దాసు, రమేష, నవీన్; లక్ష్మీనర్సయ్య, బన్నీ, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరల హక్కుల సాధనకై తహసీల్దార్‌కు వినతి

**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

వడ్డెర కులానికి న్యాయబద్ధంగా రావాల్సి న హక్కుల సాధన కోసం రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు గంభీరావుపేట మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ మెంబర్ శివరాత్రి నర్సయ్య, పిట్ల వెంకటేష్ మాట్లాడుతూ వడ్డెరలను ప్రభుత్వం గుర్తించి న్యాయబద్ధమైన హక్కుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. వడ్డెర కార్పోరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు నిధులు మంజూరు చేయాలని,



వడ్డెర విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలన్నారు. వడ్డెర కాంట్రాక్టులకు ప్రభుత్వ పనుల్లో 20 శాతం ఈఎండి లేకుండా కేటాయించాలని, వడ్డెరలకు బండ క్వారీలపైన 20 శాతం హక్కులు కల్పించాలని, వడ్డెర కార్మికులు ప్రమాదవశాతూ_ వృత్తిలో మరణిస్తే 20 లక్షలు, గాయపడితే 10 లక్షలు ఎక్స్ గ్రేషియా అందించాలన్నారు. జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్ ఏర్పాటు చేసిన నామినేట్ పదవులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిట్ల ఎల్లం, ఉపాధ్యక్షులు నర్సింలు, యూత్ కమిటీ అధ్యక్షులు పల్లపు నరేష్, నాయకులు ఎల్లయ్య, శివరాత్రి నర్సయ్య, పిట్ల వెంకటేష్, అల్లపు నర్సింలు, బోదాస్ మహేష్, దొడ్ల మల్లయ్య, శివరాత్రి నాగరాజు, సూర్య, నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

**వేములవాడ, ప్రభాతవార్త :**

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి మొక్కులు చెల్లించుకుని స్వా మివారిని దర్శించుకున్నారు. క్యూలైన్లలో స్వామి వారి దర్శ నానికి నాలుగు గంటల సమ యం పట్టింది. సోమవారం కావడంతో భక్తుల రద్దీ పెరిగి ంది. భక్తులకు ఎలా ంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.



## షర్మిల పాదయాత్రలో రాష్ట్ర సర్కార్‌లో అలజడి

**మల్యాల, ప్రభాత వార్త:**

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చేపట్టిన మహా ప్రస్థానం



పాదయాత్రకు రాష్ట్ర సర్కార్‌లో అలజడి మొదలైందని చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ తడగొంద సత్యరాజ్ వర్మ అన్నారు. సోమవారం మల్యాలలో మాట్లాడుతూ.... షర్మిల పాదయాత్రకు ప్రజలు బ్రహ్మారథం పట్టారని దీంతో రాష్ట్ర సర్కార్‌లో ఆందోళన మొదలైందన్నారు. 2023లో జరిగే ఎన్నికల్లో వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు తప్పదన్నారు. డిసెంబర్ 10న జరిగే వరంగల్ సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, మల్లారెడ్డి, కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం కు చెందిన మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పోతుల లింగయ్య అనారోగ్యాలతో మృతి చెందగా



టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, ఏబూసి శ్రీనివాస్, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ టంగుటూరి రాజ్‌కుమార్, బిట్ల మోహన్, టిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు మరిగిద్ద రాజు, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, బండి ఐలయ్య, కరింగుల రాజేందర్, గైకోటి రాజు, కౌశిక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన గెల్లు శ్రీనివాస్ యాదవ్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధీలోని కొత్తపల్లిలో టెంకురాల కిషోర్ - సోనియా కుమారుడు మన్విత్ మొదటి జన్మదిన వేడుకల్లో టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మేటి సమ్మిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ టంగుటూరు రాజ్ కుమార్, 6వ వార్డు కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్, టిఆర్ఎస్వీ నాయకులు మరిగిద్దె రాజు, అన్నం ప్రవీణ్, పర్లపల్లి నాగరాజు, గైకోటి రాజు, కరింగుల రాజేందర్, రవీందర్, కౌశిక్, హరీష్ పాల్గొన్నారు.



## వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని తహశీల్దార్‌కు వినతి పత్రం సమర్పించిన వడ్డెర సంఘం నాయకులు

### -- ప్రభుత్వం వడ్డెర కులస్థులను ఆదుకోవాలి

### -- వడ్డెర సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పృథ్వీరాజ్

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్థులను అన్ని విధాల ఆదుకోవాలని వడ్డెర సంఘం జిల్లా యూత్ అధ్యక్షులు పల్లెపు పృథ్వీరాజ్ ప్రభుత్వాన్ని కోరారు. వడ్డెర కులాన్ని ఎస్‌టి జాబితాలో చేర్చాలని జమ్మికుంట తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ బండి రాజేశ్వరి కి వడ్డెర సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ... తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు ఆదేశాల మేరకు రాష్ట్రంలో 33 జిల్లాలోని 594 మండలాల్లో సుమారు 35 నుండి 40 లక్షల మంది ఉన్న వడ్డెర్లనూ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మాకు రావాల్సిన న్యాయబద్ధమైన హక్కులను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా యూత్ అధ్యక్షులు పల్లపు పృథ్వీరాజ్, హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు పల్లపు పోశెట్టి, జమ్మికుంట టౌన్ అధ్యక్షులు పల్లపు మహేష్, గండికోట సమ్మయ్య, పల్లపు సమ్మిరాజ్, పల్లపు రవి, దారంగుల కృష్ణ, అలకుంట రాజు, పల్లపు శంకర్ కుమార్, తేజ, శివ, ఈశ్వర్, ఆదిత్య, మహేష్, వడ్డెర కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## రైతు రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలి

### -- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ డిమాండ్

**ఓదెల, ప్రభాత వార్త:**

రైతు రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ డిమాండ్ చేశారు. ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌పి రాజయ్య గౌడ్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని కేసీఆర్ ప్రకటించారు. అనంతరం నాలుగు విడతల్లో ఈ రుణాలను మాఫీ చేస్తామని అసెంబ్లీలో ప్రకటించారు. ఇప్పటికి నాలుగేళ్ళు గడిచిన రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ చేయకపోగా బ్యాంక్‌లో పాత రుణమాఫీ కాక, కొత్త రుణం మంజూరు చేయక రైతులు బ్యాంక్‌లో డిఫాల్టర్లుగా మారి పోతున్నారు. పాత క్రాఫ్‌లోన్లు చెల్లిస్తలే రంటూ చాలా మంది రైతుల అకౌంట్లను ఫ్రీజ్ చేశాయి. ఏదైనా స్కీమ్ కింద డబ్బు లు అకౌంట్‌లో పడితే వాటిని రుణమాఫీ కింద పట్టుకుంటున్నారు. పంట లాగోడికి బ్యాంక్‌లో అప్పు పుట్టక పోవడంతో ప్రైవేటు వ్యాపారులను రైతుల ను ఆశ్రయిస్తున్నారు. అధిక వడ్డీకి అప్పులు తెచ్చి సాగు చేసు కుంటు న్నారు. దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వానిదేనని, వెంటనే రైతులకు రుణ మాఫీకి నిధులు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## ఘనంగా మహాత్మ జ్యోతి రావు పూలే 132వ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మహాత్మ జ్యోతిరావు




పూలే 132వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... జ్యోతి రావు పూలే సంఘ సంస్కర్తగా దేశానికి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గాజుల భాస్కర్, పాతకాల రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గెత్సమనే ప్రార్ధన మందిరం ప్రతిష్ట ఉత్సవానికి 50 కిలోల బియ్యం అందజేసిన అంబాల ప్రభాకర్

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని మారుతి నగర్ లో నూతనంగా నిర్మించిన గెత్సమనే ప్రార్ధన మందిరం ఈనెల 30న ప్రారంభం కానుండగా ప్రతిష్ట ఉత్సవానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన జాతీయ కళారత్న అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) సోమవారం 50 కిలోల బియ్యంతో పాటు గతంలో మందిరం నిర్మాణానికి సిమెంట్ బస్తాలను కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ఇల్లందుల భద్రయ్య, రాచపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద దళితులందరికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్

### -- తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల గ్రామంలో ఉన్న దళిత కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఓదెల మండల తహశీల్దార్ కె. రమేష్, ఎంపిడివో జి. సత్తయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద దళితులకు గుంట భూమిలేని,



ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు దళిత బంధు ఇవ్వాలని, ప్రతి నిరుపేద కుటుంబానికి దళిత బంధు ఇవ్వని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు తాళ్ళపల్లి సునీల్ కుమార్, రాచర్ల రాకేష్, గోశిక గణేష్, మాట్ల హరీష్, రాచర్ల ఆంజనేయులు, గడ్డం సంపత్, రాచర్ల ప్రభాకర్, రమేష్, మాట్ల రాములు, మాట్ల రవి, మాట్ల రాజేశం, శ్రీలత, రామంచ విజయ, సారమ్మ, రమాదేవి, పోచమ్మ, స్వరూప, నర్సమ్మ, అమృత, సరోజన మధనమ్మ, లక్ష్మి, పెద్ద ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట ప్రాంతీయ ఆసుపత్రిలో నేడు పురుషుల కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

డిఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డిప్యూటి డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో నేడు మంగళవారం ఉదయం 9 గంటల నుండి జమ్మికుంట ప్రాంతీయ ఆసుపత్రిలో పురుషుల కొరకు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు ఎన్ఎస్వీ శిబిరాన్ని ఏర్పాటు చేసి శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది అర్హులైన పురుషులను తరలించి శిబిరాన్ని విజయవంతం చేయాలని డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు ఈ సందర్భంగా కోరారు.

## మహిళలకై అన్ని పోలీసు స్టేషన్‌ల్లో ప్రత్యేక మహిళ సహాయక కేంద్రాలు

### -జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి

ఆదిలాబాద్,(ప్రభాతవార్త):

దేశవ్యాప్తంగా మహిళలపై జరుగుతున్న నేరాలను తగ్గించడానికి, నేరస్తులను కఠినంగా శిక్షించడానికి, చిన్న పిల్లలపై జరుగు అఘాహిత్యాలపై,



మహిళల నేరాలను మహిళ అధికారులతోనే వెలుగులోకి తీసుకురావడినికి దేశ హోమ్ డిపార్ట్మెంట్ సహకారంతో తెలంగాణలో 750 పోలీసు స్టేషన్‌ల్లో మహిళ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభించారు. ఆదిలాబాద్, నిర్మల్, ఆసిఫాబాద్ జిల్లాలకు సంబంధించిన మహిళా హెల్ప్ డెస్క్‌లకు కేటాయించబడిన 200 మంది పోలీసు అధికారులు, సిబ్బందితో రెండు రోజుల పాటు మహిళా హెల్ప్ డెస్క్ వల్ల కలుగు ప్రయోజనాలు, సిబ్బంది బాధితులతో పాటించాల్సిన పద్ధతులపై, ఇతర శాఖ సమన్వయం, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక పోలీసు శిక్షణ కేంద్రంలో జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేకంగా మహిళ సిబ్బంది ద్వారా ఈ ఉమెన్ హెల్ప్ డెస్క్ అనేది నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ శ్రీనివాస్, సి సమయ్ జాన్‌రావు ఉమెన్ సేఫ్టీ అడిషనల్ ఎస్పీ జి. రాజారత్నం, చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

ఈ దేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు వచ్చే వరకు బీఎస్పీ పోరాడుతుందని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు



గడుగు మహేందర్ అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ ఆవరణలో పూలే విగ్రహంకు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి వర్ధంతి కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా జ్యోతి పూలే ఈ సమాజంలోని అంటరానితనంపై మూడ విశ్వసాలపై బడుగు, బలహీన వర్గాలకు విద్య కోసం సమాజంలో ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మీ కాంత్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి మిలింద్‌కుమార్, ఆదిలాబాద్ అసెంబ్లీ అధ్యక్షులు రాజ్‌కుమార్, నాయకులు సంతోష్, రోడ్డ గంగన్న, చత్రపతి, కార్తీక్‌లు పాల్గొన్నారు.

## తలమడుగు మండల విలేకరుల నూతన కమిటీ నియామకం

ఆదిలాబాద్, (ప్రభాతవార్త):

తలమడుగు మండల కేంద్రంలోని శ్రీ సద్గురు పూలాజీ బాబా ధ్యాన మందిర ప్రాంగణంలో తలమడుగు మండల నూతన విలేకరుల కమిటీని



ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అశోక్, ఉపాధ్యక్షులుగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా శివకృష్ణ, కోశాధికారిగా తిరుపతి, గౌరవాధ్యక్షులుగా ఆడెల్లు, సలహాదారులు చిన్నన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. రిపోర్టర్ల కష్టసుఖాల్లో మేమందరం తోడునీడగా ఉంటామని కమిటీ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో విలేకరుల సంజీవ్, రాములు, మహేందర్, రవికాంత్, శ్రీనివాస్, అరవింద్, నరేష్, దయాకర్, నగేష్, సుదర్శన్‌లు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ

నేరడిగొండ, (ప్రభాతవార్త):

మండలంలోని సుర్దాపూర్ గ్రామానికి చెందిన బొందిడి మాజీ సర్పంచ్ వసంత్‌దాస్ తండ్రి తగ్రెన్యల్ సింగ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో



బాధపడుతున్నారు. ఈవిషయం తెలుసుకున్న తెలంగాణ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఆయన ఇంటికి వెళ్లి యోగ క్షేమాలు తెలుసుకొని త్వరగా కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు. బలరాం జాదవ్‌తో పాటు సాబ్లే సంతోష్, సోలంకి ప్రశాంత్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభను సక్సెస్ చేయండి

నిర్మల్, ప్రభాతవార్త :

భైంసా పట్టణ శివారులో జరిగే ప్రజాసంగ్రామ యాత్ర బహిరంగ సభను సక్సెస్ చేయాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రేమేందర్‌రెడ్డి కోరారు. సోమవారం నిర్మల్ పార్టీ కార్యాలయంలో ఆయన నాయకులతో కలిసి పోస్టర్లను విడుదల చేశారు. సోమవారం జరగాల్సిన సభను పోలీసులు అనుమతి ఇవ్వకపోవడం, హైకోర్టు ఇచ్చిన అనుమతితో న్యాయమే గెలిచిందన్నారు. బరాబర్ సభ నిర్వహిస్తామని ఇచ్చిన మాట ప్రకారం నిర్వహించబోతున్నట్లు పేర్కొన్నారు. టీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన రానున్న ఎన్నికల్లో బిజెపిదే అధికారం ఖాయమని అభిప్రాయపడ్డారు. సభకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. ఇందులో లీడర్లు రావుల రాంనాథ్, మెడిసెమ్మ రాజు, మల్లికార్జున్‌రెడ్డి, అప్పాల గణేష్ చక్రవర్తి, శ్రావణ్ తదితరులు ఉన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## మొక్కలు నాటిన ఎస్సై

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని కుప్టి గ్రామంలో కేసీఆర్ పార్కులు మొక్కలు నాటే



కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నూతన ఎస్సై సాయన్న హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఎస్సై సాయన్నను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గ్రామస్తులు పోలీసులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ నవీన్‌చారి, గ్రామ సర్పంచ్ పీఏసీఎస్ చైర్మన్ రమేశ్, సామాజిక కార్యకర్త గంగయ్య పాల్గొన్నారు.

## సర్వసభ్య సమావేశంలో వాదోపవాదాలు

జైనథ్, ప్రభాతవార్త:

మండల కేంద్రంలో రైతు వేదికలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సర్పంచ్, ఎంపీటీసీల మధ్య వాదోపవాదాలతో కొనసాగింది. సంగ్వి సర్పంచ్



విట్టల్‌రెడ్డి విద్యుత్ అధికారిని గత సర్వసభ్య సమావేశంలో చెప్పినటువంటి మా గ్రామ విద్యుత్ సమస్య ఇప్పటి వరకు నెరవేర్చలేదని విద్యుత్ అధికారిని సమాధానం కోరారు. ఎంపీటీసీ దేవన్న చొరవ తీసుకొని సర్పంచులు గౌరవ సర్పంచులు గానే ఉండాలని, ఈ సమావేశాన్ని ఆగౌర పరిచొద్దని గౌరవ సర్పంచ్ విట్టల్‌రెడ్డితో చొరవ తీసుకున్నారు. దీంతో సర్పంచ్ నాకు సర్వసభ్య సమావేశంలో అడిగే హక్కు ప్రశ్నించే హక్కు నాలకు లేదా నేను ప్రశ్నిస్తే మీరు నాకు అగౌరవపరుస్తారా అని సర్వసభ్య సమావేశం నుంచి మధ్యలో నుంచి వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీపీ మారిశెట్టి గోవర్దన్, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, ఎంపీడీఓ గజానంద్, గౌరవ సర్పంచులు, ఎంపీటీసీలు , మండల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## రుణాల రికవరీ వేగవంతం చేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

రుణాల రికవరీ వేగవంతం చేయాలని అడిషనల్ పీడీ అర్క చరణ్‌దాస్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలో వసుంధర మండల సమైక్య సమావేశం ప్రతి నెలకు ఒకసారి జరుపుకుంటారు. దీనిని భాగంగానే సోమవారం తలమడుగు మండల కేంద్రంలోని ఐకేపీ భవనంలో సమైక్య సమావేశాన్ని నిర్వహించుకున్నారు. ఈ సమావేశంలో కూడా హాజరై పలు సమస్యలను పలు సూచనలను అందించారు. ఈసందర్భంగా చరణ్‌దాస్ మాట్లాడుతూ మహిళలు రుణాలు తీసుకొని ఆర్థిక స్వాలంబన దిశగా అడుగు వేస్తూ అదే సమయంలో రుణాల రికవరీ శాతాన్ని కూడా పెంచాలని కోరారు. అనంతరం సర్పంచ్ కళ్లెం కరుణాకర్‌రెడ్డి



మాట్లాడుతూ మహిళలు అన్ని రకాలుగా ఎదుగుదలని ముఖ్యంగా గ్రామ ప్రగతికి మహిళల పాత్ర కీలకమన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, వసుంధర సమైక్య మండల అధ్యక్షురాలు ప్రమీల, ఏపీఎం రాపెల్లి స్వామి, సీసీలు, వీఓఏలు, సమైక్య సిబ్బంది పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



## మహాత్మాజ్యోతిబాపులే ఆశయ సాధనకు కృషిచేయాలి

### ... జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిబాపూలే అని ఆయన ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా జడ్పి వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. సోమవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన 132వ జ్యోతిబాపూలే వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జడ్పి వైస్ చైర్మన్ మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషిచేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది జ్యోతిబాపూలే అని, అలాంటి మహాను భావుడి అడుగుజాడల్లో నడవాలని అన్నారు. జ్యోతిబాపూలే బహుజనుల అభ్యున్నతి కోసం, అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూళనకు కృషి చేసిన మహానీయుడని, సమాజంలో దురాచారాలు, మూఢనమ్మకాలు, కుల వ్యవస్థ, స్త్రీ అణచివేతపై పోరాడిన సత్య శోధకుడు, తొలి సామాజిక తత్వవేత్త జ్యోతిబాపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆత్రం సంజీవ్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సిద్దిక్, మండల కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌ఖాన్, వైస్ ఎంపీపీ స్వదేశ్ శర్మ, చింతగూడ గ్రామ మాజీ ఎంపిటిసి నికూరె నాగేందర్, తెరాస పట్టణ మైనార్టీ అధ్యక్షులు హబీబ్ , మాలీ సంఘం గ్రామ అధ్యక్షులు మోర్లె నాందేవ్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జాడి శివరాం, లెండుగురె బాబురావు, నాయకులు కలీం,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి

చింతలమానేపల్లి,ప్రభాతవార్త :

చింతలమానేపల్లి మండలంలోని పలు గ్రామాలలో జ్యోతిబాపులే 132వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. డబ్బాగ్రామ ఎక్స్ రోడ్ వద్ద మహాత్మా జ్యోతిరావుపూలే సావిత్రిబాయి విగ్రహాల వద్ద సోమవారం శివరామ సాయి యూత్ వెల్ఫర్ సొసైటి 11వ ఆవిర్భావ దినోత్స వం సందర్భంగా యూత్ సభ్యుల ఆధ్వర్యంలో మిథిల ఆసుపత్రి మంచిర్యాల సహకారంతో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా వచ్చిన చింతలమానేపల్లి టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డుబ్బుల వెంకన్న, డబ్బా గ్రామ సర్పంచ్ తహెరాబేగం వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డుబ్బుల వెంకన్న మాట్లాడుతూ సావిత్రిబాయి దేశంలోనే మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు అని అన్నారు. అనంతరం శివరామ సాయియూత్ వెల్ఫర్ సొసైటి అధ్యక్షుడు గుర్లె శ్రీనివాస్ మాట్లాడుతూ పది సంవత్స రాల నుండి ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ గోవర్ధన్, మాఈ సంఘం మండల అధ్యక్షుడు బాపురావు, ఆర్ఎంపి,పీఎంపి మండల అధ్యక్షుడు చౌదరి చందు, జునుగరి శేఖర్, ధనుంజయ్, యూత్ సభ్యులు వెంకటేష్, అశోక్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిబాపులే విగ్రహానికి నివాళులర్పించిన డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త :

మహాత్మా జ్యోతిబాపూలే 132వ వర్ధంతి సందర్భంగా కాగజ్‌నగర్ మండలంలోని వంజిరి గ్రామంలో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా బీజేపి అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నిరంతరం నవసమాజ స్థాపన కోసం పరితపించిన గొప్ప సంఘ సంస్కర్త, మహిళల సాధికారిత, విద్యాభివృద్ధికై మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మేడి కార్తిక్, జాడి దిగంబర్, అరెపల్లి కృష్ణస్వామి, వులెంగుల రవి, శ్రీకాంత్,గోండు రాజు, రాజలింగు, శంకర్, కృష్ణ, మహేష్, గణపతి, సునిల్,వసంత్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ... డాక్టర్ కొత్తపల్లి అనిత

కాగజ్‌నగర్,ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో ప్రతీ మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కొత్తపల్లి అనిత అన్నారు. సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి ఆపరేషన్‌లు అవసరమైన 14 మందికి ఉచిత భోజన వసతి, ప్రయాణ చార్జీలు కల్పించి బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ కంటి ఆసుపత్రిపి పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ మంగళవారం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, కీమ్స్ ఆసుపత్రి సిబ్బంది,పాల్గొన్నారు.



## మహనీయుడి ఆశయాల సాధనకు కృషిచేయాలి

జైనూర్,ప్రభాతవార్త :

అన్నభావుసాతే ఆశయాలకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కనక యాదవ్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన జ్యోతిబాపులే వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. వర్ధంతిని పురస్కరించుకుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి జ్యోతిబాపులే చేసిన సేవలన కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్‌లాల, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావి భీంరావు, నాయకులు అంబాజిరావు, జన్నవార్ పవన్, శంకర్ తదితరులు ఉన్నారు.



## ప్రధానోపాధ్యాయురాలుకు సన్మానం

జైనూర్,ప్రభాతవార్త :

మండలంలోని పానపటార్ గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలలో



నూతనంగా ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు స్వీకరించిన స్వర్ణలతను సన్మానం చేశారు. సోమవారం పాఠశాలకు వెళ్లి శాలువాతో సత్కరించారు. పాఠశాలలో నెలకొని ఉన్నత సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సర్పంచ్ నాయకులను హెచ్ఎం కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ ఆత్రం శంకర్, సర్పంచ్ సిడాం లక్ష్మణ్, నాయకులు ఆత్రం జగన్నాథ్‌రావు, అశోక్, సోనిబాయి, తదితరులు ఉన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణి

కెరమెరి,ప్రభాతవార్త :

మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం వివిధ గ్రామాలకు



చెందిన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు ఎంపీపీ పెందోర్ మోతిరాం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా తెరాస ప్రజలకు పథకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, తెరాస నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

నర్సా పూర్(జి) మండలంలోని రాంపూర్ గ్రామ పిపిసి సెంటర్ (వరిధాన్యం కొనుగోలు కేంద్రం)ను సోమవారం రోజు జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపూర్ వరిధాన్యం కొనుగోలు సోమవారం వరకు 13000 బ్యాగ్స్ 5200 క్వింటాళ్ల వరిధాన్యం కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించడం జరిగిందని అన్నారు. ఇప్పటి వరకు 5,60,000 క్వింటాళ్ల వరి కొనుగోలు చేయడం జరిగిందని, 20.86 కోట్ల రూపాయలు 1475 మంది రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి, డిఎం అధికారి తదితరులు పాల్గొన్నారు.



## టైగర్ జోన్ బాధితులను మా గ్రామానికి రానివ్వం

*నిర్మల్ అర్బన్,ప్రభాతవార్త :*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెత్తరపు గ్రామ దళిత పేదలతో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం నూతన కుమార్ పాల్గొని మాట్లాడుతూ పెత్తరపు గ్రామంలో భూ పోరాటం నిర్వహించ 40 మంది కోర్టు కేసులను ఎదుర్కొని జైలుకు వెళ్లారు. 10 సంవత్సరాలు కోర్టు చుట్టూ తిరిగారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టైగర్ జోన్ బాధితులైన ఆదివాసీలు రాంపూర్ మైజంపేట, గిరిజనులకు పెత్తరపు గ్రామంలోని పోడు భూమిలో పునరావాసం కల్పిస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు. పోడు కొట్టిన పేదలకు ఈ భూములను ఇవ్వకుండా పేదలకు-పేదలకు మధ్య ఘర్షణ పెట్టడాన్ని ప్రభుత్వం పూనుకోవడాన్ని ప్రజా వ్యతిరేక చర్యఅని దీనిని ప్రజలు ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించారని కోరారు. వెంటనే ఈ భూమిని సర్వేచేసి పెత్తరపు గ్రామ దళిల పేద ప్రజలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పునరావాస బాధితులకు భూమి ఇవ్వాలనుకుంటే మరోచోట ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పునరావాస బాధిత గిరిజనులు ఈ గ్రామాలకు రావద్దని ఈ భూములు ఈ గ్రామంలోని పేదలకు వచ్చేంత వరకు పోరాడుతామన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు గైని మురళీమోమన్, జిల్లా కమిటి సభ్యులు సత్యనారాయణ, పెత్తరపు గ్రామ కమిటి అధ్యక్షురాలు దుర్గం గీత, కార్యదర్శి జాడి గంగ నర్సయ్య, గ్రామ నాయకులు నందకారి పరమేష్, జాడిరాజన్న, దుర్గం రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది

### ... డిప్యూటి తహసీల్దార్ గంగాధర్

*లక్ష్మణచందా,ప్రభాతవార్త :*

ఓటు హక్కు భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటిందని డిప్యూటి తహసీల్దార్ గంగాధర్ సోమవారం మండల కేంద్రంలోని గ్రామస్థుల చేత నడపబడుతున్న సహకార జూనియర్ ఎస్విజి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్రమంకు డిప్యూటి తహసీల్దార్ గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నుండి ఓటరు నమోదు పాతశాలు స్వీకరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు తప్పకుండా ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఇందు కోసం ఫారం నెంబర్ 6 మండలంలోని అన్ని గ్రామాలలోని అంగన్‌వాడీ టీచర్‌ల వద్ద పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ప్రతీ ఒక్కరు టీచర్ల వద్ద పంచాయతీ కార్యాలయంలో ఉన్నాయని అన్నారు. ప్రతీ ఒక్కరు ఈ ఫారం 6ను నింపి దానికి ఆధార్ కార్డును వయసు నిర్ధారణ దృవీకరణ పత్రమును సమర్పించాలని సూచించారు. సమాజంలో వార్డు సబ్యుల నుండి అత్యున్నత పదవీ అయిన భారత రాష్ట్రపతి వరకు అందరిని కేవలం ఓటు ద్వారా ఎన్నుకోవడం జరుగుతందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మహిపాల్, కళాశాల అధ్యక్షుడు నారాయణ, పీవోలు శ్రీనివాస్, రమేష్, అధ్యాపకులు రాజేవ్వర్ విద్యార్థులు, వీఆర్‌ఏ సోహెల్, పాల్గొన్నారు.



## బిజెపి న్యాయాన్నే నమ్ముతుంది

### - ఆదిలాబాద్ ఎంపీ సోయంబాపురావు

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

టీఆర్ఎస్ సర్కారు ఎన్ని అడ్డంకులు సృష్టించిన బిజెపి మాత్రం న్యాయాన్నే నమ్ముకుని ఉందని ఆదిలాబాద్ ఎంపి సోయం బాపురావు అన్నారు. సోమవారం భైంసాలో బహిరంగ సభ వద్ద మీడియాతో మాటాడారు. తాను ఈ నెల 17న నిర్మల్‌లో భైంసా సభకు పర్మిషన్ అడిగామని, ఇచ్చినట్టే ఇచ్చి నిరాకరించడం దారుణమన్నారు. భైంసాలో బిజెపి సభ సక్సెస్ కావద్దన్న ఉద్దేశంతోనే సర్కారు నిరాకరించిందని ఆరోపించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ పార్టీ కోర్టుకు వెళ్లి అనుమతి తీసుకొచ్చిందన్నారు. తాము నమ్ముకున్న ధర్మమే తమను గెలిపించిందని ధీమా వ్యక్తం చేశారు. టీఆర్ఎస్ సర్కారు ఎన్నింటా మోసాలకు పాల్పడుతుందన్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. కాగా హైకోర్టులో బిజెపి వేసిన పిటిషన్‌తో విచారణ ప్రారంభమైన టైంలో ఎంపి బాపురావు భైంసా బహిరంగ సభకు కూతవేటు దూరానికి చేరుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు ఆయనను సభకు వెళ్లే మార్గంవైపు రాకుండా అడ్డుకున్నారు. దీంతో ఆయన అరగంటపాటు రోడ్డుపైనే వుచిచూశారు. మధ్యాహ్నం ఒంటి గంటకు హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత పోలీసులు ఎంపినఇ సభా స్థలానికి వెళ్లేందుకు అనుమతిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్కారుపై తీవ్రస్థాయిలో ఫైరయ్యారు. ఆయన వెంట జిల్లా సహ ఇంచార్జి మ్యాన మహేష్, లీడర్లు పైడిపల్లి గంగాధర్, నారాయణరెడ్డి, గోపాల్ సార్ధ, భోజారెడ్డి, ఓం ప్రకాష్ లడ్డా, తదితరులు ఉన్నారు.



## ఓటు హక్కు వజ్రాయుధం లాంటిది : డిటి గంగాధర్

*లక్ష్మణచాంద, ప్రభాతవార్త :*

ఓటు హక్కు భారత పౌరులకు రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం లాంటిదని డిప్యూటి తహసిల్దార్ గంగాధర్ అన్నారు. సోమవారం రోజు మండల కేంద్రంలోని గ్రామస్థుల చేత నడపబడుతున్న సహకార జూనియర్ ఎస్విజి డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఓటరు నమోదు కార్యక్రమంకు డిప్యూటి తహసిల్దార్ గంగాధర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల నుంచి ఓటరు నమోదు పత్రాలు స్వీకరించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ యువతీ, యువకులు విద్యార్థిని, విద్యార్థులు తప్పకుండా ఓటరు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకోసం ఫారం నెంబర్ 6 మండలంలోని అన్ని గ్రామాలలోని అంగన్‌వాడీ టీచర్ల వద్ద, పంచాయతీ కార్యాలయంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రతీ ఒక్కరూ ఫారం నెంబర్ 6 నింపి దానికి ఆధార్‌కార్డును వయసు నిర్ధారణ దృవీకరణ పత్రంను సమర్పించాలని సూచించారు. వార్డు సభ్యుల నుంచి అత్యున్నత పదవి అయిన భారత రాష్ట్రపతి వరకు అందరినీ కేవలం ఓటు ద్వారా ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మహిపాల్, కళాశాల అధ్యక్షుడు నారాయణ, పీవోలు శ్రీనివాస్, రమేష్, అధ్యాపకులు రాజేశ్వర్, విద్యార్థులు, వీఆర్ఏ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్ వార్త

## ఆనంధీత ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్‌ల విరణ

*భైంసారూరల్,ప్రభాతవార్త :*

భైంసా మండలంలోని బీజ్జుర్ గ్రామము ప్రైమరీ స్కూల్ బిజ్జుర్‌లో విద్యార్థులకు నోట్ బుక్స్ ఆనంధీత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉన్నత శిఖరాలకు ఎదగాలని పాఠశాల పేరు, తల్లిదండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆనంధిత ఫౌండేషన్ చైర్మన్ వాడేకర్ లక్ష్మణ్, ప్రధానోపాధ్యాయుడు అశోక్, పీఎస్ బిజ్జుర్ పాల్గొన్నారు.



## బీజేపి నాయకుల అరెస్టు

*పెంబి,ప్రభాతవార్త :*

బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పాదయాత్రకు అనుమతి లేదని మండల బీజేపి నాయకులను పాదయాత్రకు వెళ్లకుండా అరెస్టు చేసి పెంబి పోలీసులు స్టేషన్‌కి తరలించారు. పాదయాత్రకు హైకోర్టులో అనుమతి అబించడంతో బీజేపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అరెస్టైన వారిలో మండల అధ్యక్షుడు తులాల సదాశివ్ ప్రధాన కార్యదర్శి అంగ నర్సయ్య, జిల్లా నాయకులు డి. చైతన్య, గ్రామ అధ్యక్షులు కటకం బాపారావు ఉన్నారు.



## కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

*లోకేశ్వరం, ప్రభాతవార్త :*

లోకేశ్వరంలో మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంను జిల్లా పాలనాధికారి ముషారఫ్ ఫారూఖీ సోమవారం రోజు ఆకస్మికంగా తనిఖీ చేశారకు. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, విద్యార్థినులు ఆరోగ్యం, సంరక్షణకు ప్రతప్యేక శ్రద్ధతో ఉపాధ్యాయులు తమవంతుగా బాధ్యత వహించాలని తెలిపారు. కేజీబీవీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి అభినందించారు. ఈ పర్యటనలో జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి, పద్మ, ఎంఆర్‌వో సరిత, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.



## సిర్పూర్(టి) తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో షీటీంపై అవగాహన

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**
మహిళల భద్రత కోసమే షీటీం పనిచేస్తుందని, షీటీంపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండి సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు సిర్పూర్(టి)లోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూఆర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హతు ఎస్ఐ సత్తార్, షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ... డాక్టర్ కొత్తపల్లి అనిత

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**
కాగజ్‌నగర్ పట్టణంలోని కీమ్స్ మల్టీస్పెషాలిటి ఆసుపత్రిలో శ్రీ కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో ప్రతీ



మంగళవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కొత్తపల్లి అనిత అన్నారు. సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరంలో భాగంగా కంటి ఆపరేషన్‌లు అవసరమైన 14 మందికి ఉచిత భోజన వసతి, ప్రయాణ చార్జీలు కల్పించి బెల్లంపల్లి లయన్స్‌క్లబ్ కంటి ఆసుపత్రిపి పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ మంగళవారం డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ డాక్టర్ కొత్తపల్లి అనిత నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపి, కీమ్స్ ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్(టి) తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాలలో షీటీంపై అవగాహన

**కాగజ్‌నగర్,ప్రభాతవార్త :**
మహిళల భద్రత కోసమే షీటీం పనిచేస్తుందని, షీటీంపై ప్రతీ ఒక్కరు అవగాహన కల్గి ఉండి సేవలను సద్వినియోగం చేసుకోవాలని షీటీం ఏఆర్ ఎస్ఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం కుమ్రం భీం జిల్లా ఎస్పి కె. సురేష్‌కుమార్, అడిషనల్ ఎస్పి (అడ్మిన్) అచ్చేశ్వర్‌రావు ఆదేశాల మేరకు సిర్పూర్(టి)లోని తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల విద్యార్థులకు షీటీం సేవలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల భద్రతకే షీటీం ఏర్పాటు చేయడం జరిగిందని షీటీం సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. షీటీం క్యూఆర్‌కోడ్, ఫోన్ హరాస్మెంట్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలను అరికట్టడం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామాల్లో ఈవిటీజింగ్‌కు పాల్పడే తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని అన్నారు. విద్యార్థులు, మహిళలు అత్యవసర సమయాల్లో 100కు డయల్ చేయాలని షీటీం నెం. 9346987215 కాల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హతు ఎస్ఐ సత్తార్, షీటీం కానిస్టేబుల్‌లు రమా, సునిత, అధ్యాపకులు, ఉపాధ్యాయులు ,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిబాపూలే వర్ధంతి

**కౌటాల,ప్రభాతవార్త :**
మహాత్మాజ్యోతిబాపులే 132వ వర్ధంతిని మండల కేంద్రంలో సోమవారం ఘనంగా నిర్వమించారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి మాలీ సంఘం నాయకులు, మహిళలు భాజాభజంత్రీలతో భారీగా తరలి వచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు, రాష్ట్ర కార్యదర్శి ఆదె వసంత్‌రావులు మాలీ సంఘం నాయకులతో కలిసి మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతిబాపూలే విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి, కుమ్రం భీం, జగ్జీవన్‌రావు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంవారు మాట్లాడుతూ మహాత్మాజ్యోతిబాపూలే చేసిన సేవలు



వెలకట్టలేనివని, ఆయన గొప్పతనాన్ని మనమంతా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మాలీల సంక్షేమానికి మనమంతా ఏకతాటిపై ఉండి హక్కులను సాధించుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాల్, రాష్ట్ర నాయకుడు నికాడె హన్మంతు, కాగజ్‌నగర్ డివిజన్ యూత్ అధ్యక్షుడు మోర్లె వేణు, వైస్ఎంపిపి నికాడె అమ్మక్క, సర్పంచ్‌లు ఆదె శ్రీనివాస్, రమేష్,నిహారిక, నాయకులు ముక్తేశ్వర్, నాందేవ్, రాము,ఆయా గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అథ్లెటిక్ పోటీల్లో కాగజ్‌నగర్ వాసులకు పతకాలు

**కాగజ్‌నగర్‌టౌన్,ప్రభాతవార్త :**





హైదరాబాద్ గచ్చీబౌలి స్టేడియంలో ఇటీవల జరిగిన 5వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో కాగజ్‌నగర్ పట్టణానికి చెందిన పెరుక కృష్ణ మూడు పతకాలు సాధించాడు. లాంగ్‌జంప్, 400 మీటర్ల పరుగుపందెంలో బంగారు పతకం సాధించాడు, 200 మీటర్ల పరుగుపందెంలో వెండి పతకం సాధించాడు. అలాగే పట్టణానికి చెందిన జూల చంద్రయ్య 400 మీటర్ల పరుగు పందెంలో బ్రాంజ్ మెడల్ సాధించి పతకాన్ని పొందారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

**ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త :**
అయ్యప్ప పడిపూజలను జిల్లా కేంద్రంలో స్వాములు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం పట్టణంలోని స్థానిక వాసవి ఆలయం సమీపంలో పాపిని వెంకటేశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప పడిపూజను నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు నలిని మోహన్, కాంద్రె విశాల్, తదితరులు ఉన్నారు.



మంచిర్యాల వార్త

## కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని వినతి

### - పోచమ్మ యూత్ ఆధ్వర్యంలో ఎంఆర్‌వోకు వినతిపత్రం

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో నాటిన కోనోకార్పస్ మొక్కల వల్ల మానవాళి మనుగడకే ప్రమాదమని వార్త కథనాలు రావడం పలువురు శాస్త్రవేత్తలు



నిపుణులు ఆ మొక్కలు ఎక్కువగా కార్బన్‌డైయాక్సైడ్‌ను వదులుతాయని అందువల్ల శ్వాసకోస వ్యాధులతో పాటు ఇతర అనారోగ్యాలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు. మానవాళికే కాకుండా పశు పక్ష్యాదులకు సైతం ఈ మొక్కల వల్ల ఇబ్బంది కలిగే అవకాశం ఉన్నందున వెంటనే కోనోకార్పస్ మొక్కలను తొలగించాలని ఎంపిడివో సమక్షంలో ఎంఆర్‌వో సురేశ్ కుమార్‌కు జనహిత కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించామని ముస్తాబాద్ పట్టణానికి చెందిన పోచమ్మ యూత్ సభ్యులు తెలిపారు.

## విద్యార్థులకు దుప్పట్లు, స్వెటర్లు, పుస్తకాల పంపిణీ

### - విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### - ఎంపీపీ శరత్‌రావు

**ముస్తాబాద్, ప్రభాతవార్త :**
మండలంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులముల సమీకృత బాలుర వసతి గృహం పోతుగల్‌లో విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం నుండి వచ్చిన దుప్పట్లను, స్వెట్టర్లను, లైబ్రరీ పుస్తకాలను ఎంపీపీ జనగామ శరత్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం కోసం ఖర్చుకు వెనుకాడకుండా వారికి సకల వసతులు కల్పిస్తూ విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ సమీకృత బాలుర వసతి గృహంలో ఉంటూ విద్యనభ్యసిస్తున్న ముప్పై ఎనిమిది మంది విద్యార్థులకు చలిని తట్టుకోవడానికి దుప్పట్లతో పాటు స్వెట్టర్లను ప్రభుత్వం అందించిందని అలాగే లైబ్రరీలోకి పుస్తకాలు, విద్యార్థులు ఆడుకోవడానికి స్పోర్ట్స్ మెటీరియల్‌ను అందజేయడం విద్యార్థుల భవిష్యత్తు పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. హాస్టల్ వార్డెన్ కరుణాకర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి విద్యార్థుల కోసం వసతి గృహానికి వచ్చిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గుండం నర్సయ్య, సర్పంచ్ గౌతంరావు, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నమనేని శ్రీనివాసరావు, ఎంపిటిసి కొండ బాలకిషన్, ఏఎంసి చైర్మన్ శీలం జనాబాయి, విద్యార్థులు, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎంపీ సంజయ్‌కు ఘన స్వాగతం



**కోరుట్ల, ప్రభాతవార్త:** ప్రజా సంగ్రామ యాత్రకై సోమవారం వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్‌కు స్థానిక శ్రీసాయిబాబా ఆలయం వద్ద బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఆలయంలోని అర్చకులు పూలమాల వేసి, ఆశీర్వచనాలు అందజేశారు. పెద్ద ఎత్తున్న బీజేపీ కార్యకర్తలు శ్రీసాయిబాబా ఆలయం నుండి స్వాగతం పలికి, పట్టణ శివారులోని గోదాం ఏరియా వరకు ప్రజా సంగ్రామ యాత్ర విజయవంతం చేయాలని కోరుతూ బైక్ ర్యాలీ నిర్వహించి, ఎంపీ సంజయ్‌కు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీచైర్మెన్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుల ఉమ, కోరుట్ల నియోజకవర్గ ముఖ్యనాయకులు సురభి నవీన్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్, కార్యదర్శి పోతుగంటి శ్రీనివాస్, నాయకులు రాచమడుగు శ్రీనివాస్, పంచిరి విజయ్, సత్యనారాయణ, పెండెం గణేష్, టివి.శేఖర్, ఆకుల రంజిత్, వెంకట్‌లతో పాటూ బీజేపీ, బీజేవైయం నాయకులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ధరఖాస్తులు పరిష్కరించాలి

- కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ ప్రతినిధి,ప్రభాతవార్త:** ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు సత్వర పరిష్కార దిశగా నిర్వహిస్తున్న,ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే దరఖాస్తులకు అధికారులు ప్రాదాన్యం ఇచ్చి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు.సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 218 దరఖాస్తులను స్వీకరించారు.అందులో మానకొండూర్ తహసీల్దార్‌కు సంబంధించి 27 దరఖాస్తులు,మున్సిపల్ కార్పోరేషన్ 20,జిల్లా పంచాయితి కార్యలయానికి 16,ఆర్డిఓ,కరీంనగర్ కార్యాలయానికి 12,వివిధ శాఖల నుంచి 143 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు జి.వి.శ్యాంప్రసాద్ లాల్, గరిమా అగర్వాల్,జడ్పి సిఈఓ ప్రియాంక, ఆర్డిఓ ఆనంద్ కుమార్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, కలెక్టరేట్ ఏఓ నారాయణస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తయి యువతీ, యువకులు ఓటరుగా తమ పేరును నమోదు చేసుకునేందుకు సమీప బూత్ స్థాయి అధికారి లేదా మండల తహశీల్దార్ (అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి)ని సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ఓటరుగా నమోదు చేసుకునే ందుకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. ఎన్‌విఎస్‌పి. ఇన్ అనే వెబ్ సైట్ వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు ఓటరు రిజిస్ట్రేషన్ హెల్ప్ లైన్ నెంబర్ 1950 నెంబర్‌కు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# ప్రణాళికబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ప్రణాళికబద్ధంగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ తన ఛాంబర్‌లో వానాకాలం 2022-23 సంవత్సరానికి సంబంధించి ధాన్యం కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. రైతులు పండిస్తున్న ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, జిల్లాలో నవంబర్ 2వ వారం నుంచి పెద్ద ఎత్తున ధాన్యం సరఫరా జరుగుతుందని, వీటిని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఇప్పటి వరకు 120206 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి తోట వెంకటేష్, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మాచారి, ఎన్‌డిసి నర్సింహమూర్తి, జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి, సంబంధిత అధికారులున్నారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు అధిక ప్రాధన్యత ఇవ్వాలి





- జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్

**సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త:** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులకు అధిక ప్రాధన్యతతో పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. సోమవారం సమీకృత కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 37 దరఖాస్తులను అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, ఖీమ్యానాయక్ స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ప్రజల ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తున్నరని అన్నారు. అధికారులు శాఖ పరంగా సమన్వయంతో ఫిర్యాదులపై సానుకులంగా వ్యవహరించడంతో పాటు పరిష్కరానికి ప్రాధన్యత ఇవ్వాలని తెలిపారు. అర్జిలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికపుడు పరిశీలిన జరుపుతూ సమస్యల పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో శ్రీనివాస్ రావు, పవన్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచుతూ శాశ్వత గర్భ నిరోధకానికి నో స్కాల్పెల్ వ్యాసెక్టమీ చేయించాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** కుటుంబ నియంత్రణలో పురుషుల భాగస్వామ్యం పెంచుతూ శాశ్వత గర్భ నిరోధకానికి నో స్కాల్పెల్‌వాసెక్టమీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ వి.లక్ష్మీనారాయణతో కలిసి నో స్కాల్పెల్ వాసెక్టమీ శస్త్ర చికిత్సల పక్షోత్సవాల సందర్భంగా రూపొందించిన కరపత్రాన్ని విడుదల చేశారు. జిల్లాలో కుటుంబ నియంత్రణ వార్షిక లక్ష్యం 4300కు గాను 2508 ప్రగతి లక్ష్యంగా 64శాతం 1613 నిర్వహించగా, అందులో టుబెక్టమీ 1496, డిపిఎల్ 30, ఎన్ఎస్‌వి 87 నిర్వహించడం జరిగిందని అన్నారు. అలాగే తాత్కాలికగర్భ నిరోధక పద్ధతులు అవలంబించే విధంగా అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, వైద్య శాఖ సిబ్బంది తదితరులున్నారు.

## కారోబార్ల సమస్యలను పరిష్కారించాలని అదనపు కలెక్టర్‌కు వినతి



**ముత్తారం, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలలో పని చేస్తున్న కారోబార్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పెద్దపల్లి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌కు సోమవారం ముత్తారం మండల కారోబార్ల సంఘం ఆధ ్వర్యంలో వినతి పత్రాన్ని సమర్పించారు. కారోబార్లకు ప్రత్యేక స్టేటస్ ఇప్పించాలని, వేతనాలను పెంచాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ సర్పంచ్‌లకు, కార్యదర్శులుకు, ప్రజలకు వారధిలా పని చేస్తున్న తమకు ప్రత్యేక స్టేటస్‌ను ఇచ్చి, 20,500 రూపాయల కనీస వేతనం చెల్లించి, తమ సమస్యలను పరిష్కరించాలని, అలాగే ప్రతి నెల 1న వేతనాలు చెల్లించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘం జిల్లా అధ్యక్షులు కాసిపేట అశోక్, ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లికార్జున్, కారోబార్లు తదితరులున్నారు.

## ఊటూరు సొసైటీని సందర్శించిన నాగాలాండ్ బృందం

**మానకొండూర్,ప్రభాతవార్త :** మండలంలోని ఊటూరు సొసైటీని నాగాలాండ్ బృంధం సభ్యులు సోమవారం సందర్శించారు. ఊటూరు సొసైటీ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో గోదాములను నిర్మించి రైతులకు ఎరువులు, విత్తనాలు, పెట్రోల్,డీజిల్ బంకు, రైస్ మిల్, విత్తన ఉత్పత్తి, వాటర్ ప్లాంట్ తో పాటు వ్యక్తిగత ఋణాలు పలు సేవలపై సొసైటీ అధ్యక్షులు ముద్దసాని ప్రదీప్ రెడ్డి బృందం సభ్యులకు వివరించారు. సంఘంలో రైతులకు అందిస్తున్న సేవలపై నాగాలాండ్ బృంధం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగాలాండ్ ఆర్‌సిఎస్ బృంధం సభ్యులు, సీఈవో మనోజ్, సొసైటీ అధ్యక్షులు ప్రదీప్‌రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సతీష్, సీఈవో రవీందర్, సంఘం డైరెక్టర్లు ఎర్ర మల్లయ్య, భాగ్యమ్మ, చక్రవర్తి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

